28న జాబ్ మేళా : నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట : ఈనెల 28వ తేదీన పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల వేదికగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్నికల ముందు గ్రామాల్లో ప్రచారానికి తిరిగినప్పుడు చాలామంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని గుర్తించారన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 50 కంపెనీలు 1000 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధపడుతున్నాయని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు ముందుగా వారి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాకు సంబంధించి గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరావు, బొంది కాశీ విశ్వనాథ్, యాళ్ల వరహాలబాబు, చిక్కాల శ్రీను, జూరెడ్డి ప్రసాద్, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో శ్రీనివాస రామానుజన్ జయంతి

విశాలాంధ్ర-నర్సీపట్నం : గణిత శాస్త్రవేత్త,20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప మేధావులలో ఒకరైన శ్రీనివాస రామానుజన్ అయ్యాంగర్ జయంతిని శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు గ్రంథాలయధికారిణి పి. దమయంతి ఘనంగా నిర్వహించారు. చదవడం మాకిష్టం కార్యక్రమానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు రామానుజన్ గురించి వివరించారు. రిసోర్స్ పర్సన్ ఆర్. సత్తిబాబు విద్యార్థులకు గణితం చేయడంలో సులభ పద్ధతులు వివరించి, విద్యార్థులచేత చిన్న చిన్న లెక్కలు ఇచ్చి చేయించారు. విద్యార్థులు వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి . ప్రభాకర్ మాట్లాడుతు రామానుజన్ గారి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచారు .

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -సబ్బవరం:మండలంలోని అంతకాపల్లి శివారు రావులమ్మపాలెంలో జెడ్పి హైస్కూల్ 1993-94 సంవత్సరం బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అడ్డూరు మజ్జిగైరమ్మ గుడి ఆవరణలో ఆదివారం అపురూప కలయికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం అపూర్వమైన కలయికగా అభివర్ణించారు. వారు సుమారు 30 ఏళ్ల క్రితం ఆ పాఠశాల చదువుకుని ఎక్కడెక్కడ స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను అల్లరి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విందు, వినోదాలను పంచుకున్నారు. అలాగే గ్రూపులుగా ఫోటోలు దిగి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులకు ఏ ఒక్కరికి కష్ట వచ్చినా ఆర్థిక సహాయం చేయడానికి తీర్మానం చేశారు. అలాగే అందరూ కలిసి సంయుక్త భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంతకపల్లి గ్రామ ఉపసర్పంచ్ గొర్లి అప్పారావు, మిడతాడ ఈశ్వరరావు ,చిటిమిరెడ్డి అప్పారావు ,చిటిమిరెడ్డి నాయుడు, కే. రాజు, చొక్కాకుల దేవుడు బాబు ,రొంగలి బుచ్చంనాయుడు, అనకాపల్లి సోంబాబు కోటాన ఆనంద్, నలిగిరి అప్పలరాజు, భాగ్యవతి, దేముడమ్మా,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయసహాయకుల నూతన కార్యవర్గం ఏర్పాటు



విశాలాంధ్ర -మాకవరపాలెం: ఆదివారం నర్సీపట్నం నందు రాష్ట్ర వ్యవసాయ సహాయకులు అధ్యక్షులు పి. రాంప్రసాద్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా వ్యవసాయ సహాయకుల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కార్య వర్గంగా అధ్యక్షుడు: హరీష్ అప్పారావు (అనకాపల్లి) జనరల్ సెక్రటరీ:సత్యారావు(చోడవరం) ట్రెజరర్:సౌజన్యవాని(పాయకరావుపేట) వర్కింగ్ ప్రెసిడెంట్: అప్పలనాయుడు (చోడవరం) ఉపాధ్యక్షుడు: రాకేష్ (పాయకరావుపేట) జాయింట్ సెక్రటరీ: గౌరినాయుడు (నర్సీపట్నం) ఆర్గనైజింగ్ సెక్రటరీ: మహేష్ (పాయకరా వుపేట) మహిళా కార్యదర్శులు: ప్రియాంక (పాయకరావుపేట) మరియు మౌళ్య (అనకాపల్లి) ఈసీ మెంబెర్స్ గా అనకాపల్లి - జ్యోతీమోహన్ నర్సీపట్నం-జ్యోతి, జయచోడవరం - హరీష్ యలమంచిలి - అనురాధ పాయకరావుపేట - శ్రావణ్ లను ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా బి.వి.రావు వర్ధంతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మాల జాతి కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు బివి రావు అని మాల మహానాడు జేఏసీ కన్వీనర్ పెదపాటి మేఘ రంజన్ అన్నారు. బి.వి. రావు 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదంటూ పోరాటాలు చేసిన యోధుడు బి.వి. రావు అన్నారు. అంబేద్కర్ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిరుకూరి పేర్రాజు, ఐ.ఎన్. మూర్తి, తాటిపాక లోవరాజు, పల్లా ప్రసాద్, కువల కుమార్, గారా రమేష్, గాతాడ అప్పారావు, దండా లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ అంబేద్కర్ పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గౌతమ బుద్ధుని విగ్రహానికి మహా జ్ఞాని గౌతమ బుద్ధ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కి కాస్త జ్ఞానం కల్పించు అని విజ్ఞాన పత్రం అందజేశారు. . ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ. పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కేంద్ర క్యాబినెట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయిపోయిందని దానికి బదులుగా హిందూ దేవుళ్లను స్మరిస్తే ఏడు జన్మల స్వర్గప్రాప్తి కలుగుతాదని అమిత్ షా చెప్పడం అంటే రాజ్యాంగాన్ని అగౌరపరచడమేనని దొరబాబు అన్నారు. రాజ్యాంగం మీద విశ్వాసం లేని అమిత్ షా కేంద్ర మంత్రివర్గంలో ఉండే అర్హత లేదని దొరబాబు తెలిపారు. స్వేచ్ఛ, స్వతంత్రం , బలహీన వర్గాల ప్రయోజనాలు మహిళా హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం చేశారన్నారు. అగ్రకులాల చేతిలో అధికారం ఉండాలని చెప్పే మనువాదం మోడీ ప్రభుత్వం,తరచూ రాజ్యాంగాన్ని చులకన చేస్తూ మాట్లాడుతుందని విమర్శించారు. దేశంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా ఉన్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం ప్రజాస్వామ్యవాదులందరూ ఐక్యం కావాలని దొరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.బాబ్జి , ఎం.యిర్మీయా, కోరబిల్లి శంకర్రావు, వీరు యాదవ్,సత్యనారాయణ, సింహాద్రి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు .

పేటసూదిపురం రోడ్డు పనులకు భూమి పూజ

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండలంలోని పేట సూది పురం గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా సుమారు 52 లక్షల రూపాయలు రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరయ్యాయి. దీంతో ఈ పనులను ప్రారంభం చేసే సమయం కావడంతో స్థానిక సర్పంచ్ కరణం హేమమాలిని చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డుతో ఇబ్బంది పడుతున్న తరుణంలో రోడ్డు మంజూరు కావడం ఎంతో శుభ పరిణామం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వజ్రపు శంకరరావు, అల్లాడ నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు బోయిన రామవతారం, కరణం శివ, వీసం అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి డోలీమోతల సమస్య ...



విశాలాంధ్ర-చోడవరం/బుచ్చయ్యపేట: చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు గిరిజన ప్రాంతాల పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి పరస్పర చర్చలో గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు వలన ప్రాణాలు కోల్పోతున్న చలిసింగం గిరిజన గ్రామ ప్రజలకు అత్యంత అవసరం అయిన రోడ్డుకు సంబంధించిన అటవీ శాఖ అనుమతులు తక్షణ ఆవశ్యత గురించి వివరించారు. అలాగే చోడవరం నియోజకవర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అందులో ముఖ్యంగా చాకిపల్లి, రామజోగిపాలెం గ్రామాల వద్ద పెద్దేరు నదిపై వంతెన లేక వందలమంది రైతులు, వ్యవసాయ కూలీలు, పాడి పశువులు ఎదుర్కొంటున్న అత్యంత తీవ్ర సమస్యను పవన్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఉపముఖ్యమంత్రి సావధానంగా విని, సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలకి తన మద్దతు నిరంతరం ఉంటుందని తెలియచేస్తూ పార్టీ క్యాడర్ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం చోడవరం ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్క రించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు అని, సమాజానికి సేవ చేయాలనే పార్టీ అంకితభావాన్ని మరింత బలోపేతం చేస్తుంది అని రాజు అన్నారు. పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేకంగా సేకరించిన మహాత్మ గాంధీ సహచరుడు అయిన ప్రముఖ రచయిత ధర్మపాల్ రచనలలో ప్రముఖమయిన ఐదు పుస్తకాలైన పంచాయితీరాజ్ యాజ్ ది బేసిస్ అఫ్ ఇండియన్ పొలిటీ,సివిల్ డిసోబిడియన్స్ అండ్ ఇండియన్ ట్రెడిషన్,ఇండియన్ సైన్స్ అండ్ టెక్నాలజీ,భారతీయ చిత్త మానస్ అండ్ కళ ,ది బ్యూటిఫుల్ ట్రీ , పుస్తకాలను పవన్ కు బహుకరించారు.

100% సదరం సర్టిఫికెట్లకై ఎన్టీఆర్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు

అర్హులైన దివ్యాంగులు హాజరుకావాలి : ఆకుల ఫౌండేషన్ పిలుపు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా 85 శాతం దాటిన వికలాంగులు పూర్తిగా మంచానికే పరిమితమైతే వారు 15వేల రూపాయలు పెన్షన్ పొందడానికి 100% సదరం సర్టిఫికెట్ కొరకు స్థానిక వంద పడకల ఆసుపత్రిలో ప్రతి మంగళవారం శుక్రవారం లో వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన దివ్యంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నట్లు దీని కొరకు దివ్యాంగులు గతంలో వైద్యులు మంజూరు చేసిన సదరం సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటో తో స్థానిక హాస్పటల్లో హాజరుకావాలని ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులంతా వినియోగించుకోవాలని ఆకులా ఫౌండేషన్ అధినేత ఆకుల నాగేశ్వరరావు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ వద్ద మద్యం బాటిళ్ల ను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్సై ఈశ్వరరావు తెలిపారు. నక్కపల్లి మండలం పాటిమీద గ్రామానికి చెందిన పెంటకోట నాని ఆదివారం సుంకరమెట్ట జంక్షన్ నుంచి మద్యం బాటిళ్లు తరలిస్తున్నట్లు సమచారంతో అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద 11 మద్యం బాటిళ్లను గుర్తించి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

పది విద్యార్థులకు ప్రేరణ శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-చోడవరం: పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కె. రాజేశ్వరి అన్నారు. చోడవరం పరిధిలోని 12 బీసీ వసతి గృహ సంక్షేమ హాస్టల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం స్థానిక ఉషోదయ కాలేజీ ఆవరణలో ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వసతి గృహ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఓ మైలురాయి వంటిదని తెలిపారు. 10లో పట్టు సాధించిన వారు జీవితంలో ఉన్నత స్థానాలను పొందుతారని తెలియజేశారు. పదవ తరగతి సబ్జెక్టు వారీగా టెక్స్ట్ పుస్తకాలు క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుని రాని విషయాలపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. నరసింహులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో పార్టీ జెండా ఎగరవెయ్యాలి

సిపిఐ మండల పార్టీ కార్యదర్శి మేకా భాస్కరరావు

విశాలాంధ్ర-గొలుగొండ: పేదలు, కర్షకులు, కార్మికులు పక్షాన నిరంతరం పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా గ్రామ గ్రామాన సిపిఐ పార్టీశాఖల ఆధ్వర్యంలో జెండాలను ఎగురు వెయ్యాలని సీపీఐ మండల కార్యదర్శి మేకా భాస్క రరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులతో మేకా భాస్కరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా సిపిఐ పార్టీరాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 31 వరకు మండలంలో అన్ని గ్రామాల్లో కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 26వ తేదీన మండల కేంద్రమైన గొలుగొండలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసి బహిరంగ సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు అభిమానులు వేలాదిక తరలివచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

డైట్ లో "మ్యాథమెటిక్స్ డే"

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ నందు గణిత శాస్త్రములో ప్రముఖ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి ఆదివారం ఆదివారం ఘనంగా జరిగింది. రామానుజన్ చేసిన కృషిని గుర్తు చేసుకొని నేటి విద్యార్థులు గణిత శాస్త్రముపై మరింత అవగాహనా పెంచుకొని పై స్థాయికి ఎదగాలని ప్రిన్సిపాల్ డా// ఆర్ వైకుంఠరావు అన్నారు. రామానుజన్ అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ,ముఖ్యముగా సంఖ్య సిద్ధాంతం, అనంత సిద్ధాంతం వంటి రంగాల్లో చేసిన గొప్ప కృషి గురించి వివరించారు. అదేవిధంగా, విద్యార్థులకు ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, స్వయంగా గణిత గణనలు పరిష్కరించే ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం, తర్వాత, బీఎస్ అండ్ హెచ్ హెచ్ఓడీ, తన ప్రసంగంలో 2024 సంవత్సరానికి సంబంధించిన థీమ్ , "గణితం: ఆవిష్కరణ, పురోగతికి బ్రిడ్జి" అని పేర్కొన్నారు. ఈ థీమ్ గణిత సిద్ధాంతాలు ఎలా విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతికత, ఆవిష్కరణలను మౌలికంగా ప్రేరేపిస్తాయో వివరించారు. అలాగే, విద్యార్థులను గణిత శాస్త్రంలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను సృష్టించాలని కోరారు. తర్వాత, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రపై సమాచారం కలిగిన ప్రసంగాలు ఇచ్చారు. రామానుజన్ సంఖ్యా సిద్ధాంతంపై చేసిన వివిధ సమీకరణాలు చూపించే పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారు.ఈ కార్యక్రమములో బేసిక్ సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు

విశాలాంధ్ర -అచ్యుతాపురం : ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేనలోకి చేరారు . ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో రాంబిల్లి మండల జనసేన నాయకులు ఆధ్వర్యం లో రాంబిల్లి, గోవిందపాలెం గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ తో పాటు సుమారు 70 మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు , ద్వారపురెడ్డి బాబ్జి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆదినారాయణ మహిళా కళాశాల పూర్వపు విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర-అనకాపల్లి: గవరపాలెంలో గల ఆదినారాయణ మహిళా కళాశాలలో 1988-93 వరకు ఇంటర్ బిఏ ఆర్ట్స్ గ్రూప్లో విద్యను అభ్యసించిన విద్యార్థినులు 32 సంవత్సరాల తర్వాత అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఆదివారం కలిశారు. బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, శ్రీకాకుళం వంటి దూర ప్రాంతాల నుండి అనకాపల్లిలో తమ పూర్వపు విద్యార్థులతో తీపి జ్ఞాపకాలు పంచుకునేందుకు ఉత్సాహంగా హాజరయ్యారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన ఆదినారాయణ మహిళా కళాశాల అధ్యాపకులు ఇందిర రత్నమాల, కనకదుర్గ, పద్మకుమారి, కమల , వెంకటలక్ష్మి, విజయ లను విద్యార్థులు శాలువాతో సత్కరించి జ్ఞాపిక లు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులు చూపిన అభిమానం పట్ల అధ్యాపకులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ కార్యక్రమం లో విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు సతీమణి మాధవి లత, కాండ్రేగుల శ్రీలక్ష్మి, కొణతాల జ్యోతి, కర్రీ పద్మావతి, బుద్ధ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని గుంటపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ముందుగా తమకు విద్యను నేర్పించిన గురువులు ఎస్.రామనాగు, ఎం.అప్పారావు లను ఘనంగా సన్మానించారు. చిన్నతనంలో ఆడి పాడిన విషయాలను జ్ఞాపకం తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట వెంకట సత్య గంగాధర్, తోట వెంకట చలపతిరావు, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, గట్టెం గంగారావు, దేవవరపు అనంత రామలక్ష్మి, గట్టెం ఏసుదాసు, పల్యాల వెంకటరమణ, తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో మళ్ల సురేంద్ర

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలో గాంధీనగరం ఫుల్ గోస్పెల్ చర్చ లో ఆదివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ. క్రీస్తు చూపించిన మార్గం అనుసరణీయమని ప్రతి ఒక్కరూ జాలి, దయ, ప్రేమ కలిగి ఉండాలని క్రీస్తు మార్గంలోని ప్రశాంత ఉంటుందని అన్నారు. ఇదిలా ఉండగా గోల్డ్ వాసు ఆర్థిక సహాయంతో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోస్టర్ చంద్రశేఖర్, విక్టోరియా మేరీ గ్రేస్, గోర్లి సువర్ణ రాణి, రవితేజ, రియాజ్, భానుచందర్ (అఖి), తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ స్వర్గీయ లగుడు నూకినాయుడు ఆశయ సాధనకు కృషి చేయాలి

కృష్ణదేవి పేటలోఘనంగా 27వ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర-గొలుగొండ: నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి గిరిజన మైదాన ప్రాంత ప్రజల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటాలు చేసి చివరకు సిపిఐ మావోయిస్టు ల తుపాకీ తూటాలకు ప్రాణాలు కోల్పోయిన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ లగుడు నూకి నాయుడు ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నూకి నాయుడు స్థూపం వద్ద గొలుగొండ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మేక భాస్కరరావు ఆధ్వర్యంలో 27వవర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు సానుభూతిపరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేక సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ లగుడు నూకి నాయుడు కొయ్యూరు, గొలుగొండ మండలాలకు సిపిఐ పార్టీ కార్యదర్శిగా సేవలందిస్తూ పార్టీ నిర్మాణం తో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ ప్రాంతాల్లో అధికంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించారని తెలిపారు. ముందుగా కృష్ణ దేవి పేట గ్రామము లో లగుడు నూకి నాయుడు విగ్రహానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులు లగుడు శ్రీనివాసరావు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి జి రాధాకృష్ణ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల మరణానికి కారణమైన వారిని తక్షణం అరెస్టు చేయాలి

సీపీఐ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం-మాడుగుల బి.ఎన్.రోడ్డులో అపార్ట్మెంట్లు షాపింగ్ మాల్ పేరుతో అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మా ణాలు చేపడుతూ, భవన నిర్మాణ కార్మికుల ప్రాణాలు పొట్టన పెట్టుకుంటున్న వైసిపి సర్పంచ్ బలిరెడ్డి నాగేశ్వరరావు, షేక్ హుసేన్ ఉరఫ్ శ్రీను తదితరులు, వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆదివారం సమావేశమైన రెడ్డిపల్లి మాట్లాడుతూ బి.ఎన్. రోడ్ లో స్టేట్ బ్యాంక్ పక్కన పాత శ్రీనివాసహల్ ఆవరణలో కడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ దశలో వైయస్సార్ పార్టీ అండదండలతో యాజమాన్యాలు ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోపోవడంతో కార్మికులు వరుసగా ప్రమాదాల బారినపడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. చోడవరంలో నాలుగు, 5 అంతస్తులు నిర్మాణాలు యదేచ్ఛగా చేపడుతున్నారని, నిర్మాణ దశల్లో పొట్టకూటి కోసం వస్తున్న భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల భారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నను పంచాయతి, కార్మిక శాఖ, పోలీస్, రెవెన్యూ అధికారులు లంచాలమత్తులో సాధారణ ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో, బడాబాబులు కార్మికులు ప్రాణాలు పొట్టన పెట్టుకుంటున్నారని అన్నారు. బహుళ అంతస్తుల భవనాలు నిర్మించేటప్పుడు కనీస నియమ నిబంధనలు, పాటించకుండా, ఎటువంటి భద్రతా చర్యలు, సెట్ బాక్స్ లేకుండా కాలువలు లో నీరు వెళ్లడానికి అవకాశం లేకపోయినా అపార్ట్మెంట్లు షాపింగ్ కాంప్లెక్స్ లకు దారి లేకపోయినా అధికారులు అడ్డుగోలు అనుమతులు ఇస్తూ చేతులు దులుపు కుంటున్నారని తెలిపారు. అధికారులు ప్రభుత్వం వద్ద వేతనం తీసుకుంటూ రాజకీయ నాయకులకు, బడా బాబులకు లోబడి పని చేస్తున్నారని ఆరోపించారు. కాసులు కురిపిస్తే చాలు ప్రభుత్వ అధికారులు ఎంతటి అన్యాయానికైనా బరితెగిస్తున్నారని తెలియజేశారు. చోడవరం పాత

లక్ష్మీ థియేటర్ వద్ద పర్మిషన్ లేకుండా అపార్ట్మెంట్లో నిర్మాణం చేపడు తున్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రాజకీయ నాయకులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అధికారుల అండదండలతో నిర్మాణ దశల్లో ఎన్ని అక్రమాలు ఎంతటి అన్యాయం చేయడానికి అయినా నిర్మాణదారులు వెనకడుగు వేయటంలేదని తెలియజేశారు. బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు, కార్మికుల వరస మరణాలపై పంచాయతీ కమిషనర్, ముఖ్యమంత్రి దృష్టిలో పెడతామని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల మరణానికి కారణమైన వైసీపీ సర్పంచ్ నాగేశ్వరరావు, షేక్ హుసేన్ ఉరఫ్ శ్రీను, వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ చర్యలు చేపట్టి, తక్షణమే అరెస్టు చేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

23న రైతాంగ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేయాలి

ఏ.పి రైతు సంఘాల సమన్వయసమితి పిలుపు...

విశాలాంధ్ర-చోడవరం : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు కమ్యూనిస్టు అనుబంధ రైతు సంఘాలు అధికారులకు వినతి పత్రాలు అందజేయవలసిందిగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి అందజేసిన మెమోరాండం కాపీ పై అనుబంధ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు సంతకాలు చేసి అధికారులకు అందజేయాలన్నా ప్రభుత్వ నూతన మార్కెటు చట్టం కాపీని దగ్ధం చేయాల్సిందిగా కోరారు.

గుండెపోటుతో సర్పంచ్ భర్త మృతి

విశాలాంధ్ర-కే కోటపాడు: ఈ మండలం గొందు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు బండారు లక్ష్మణరావు ఆదివారం తెల్లవారుజామున తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందాడు. లక్ష్మణరావు సతీమణి కనకమల్లేశ్వరి గ్రామ సర్పంచ్ గా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో మంచి సౌమ్యుడుగా పేరు ఉన్న లక్ష్మణరావు ఆకస్మిక మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలుగుదేశం నాయకులు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సందర్శించి నివాళులర్పించారు.

జనసేనలో అందరూ అధ్యక్షులే నట ....!

అయోమయానికి గురౌతున్న కార్యకర్తలు

విశాలాంధ్ర-కె కోటపాడు: జిల్లా, రాష్ట్ర నాయకత్వం కే కోటపాడు మండలంలో జన సేన పార్టీని పక్కన పెట్టేసినట్లే కనిపిస్తుంది. కిందిస్థాయి నాయకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే... మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా చౌడువాడ గ్రామానికి చెందిన బాలిబోయిన సంతోష్ ను గత సార్వత్రిక ఎన్నికల ముందు నుండే నియమించారు. ఇటీవల నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న రాయపురెడ్డి కృష్ణ పేరుతో బాలిపోయిన సంతోష్ స్థానంలో ఉగ్గిన త్రినాథ్ ను మండల పార్టీ అధ్యక్షుడుగా నియమిస్తున్నట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చారు. సంతోష్ తనకు మాట మాత్రం కూడా చెప్పకుండా మార్చడమేమిటిని జిల్లా పార్టీ అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం మండల శాఖ అధ్యక్షులు ఎవర్ని మార్చలేదని ఎమ్మెల్యే పంచకర్ల స్పష్టం చేశారు. ఇటీవల పవన్ కళ్యాణ్ అల్లూరి జిల్లా ఏజెన్సీ పర్యటనలో ఉగ్గిన త్రినాథ్ మండల అధ్యక్షుడు హోదాలో పలు పత్రికలకు స్టేట్మెంట్లు ఇచ్చారు. పార్టీ అధిష్టానం నుండి ఎటువంటి నియామక పత్రం లేకుండా నేనంటే నేను అంటూ చెబుతుండటంతో మీడియాకు తలనొప్పిగా తయారయింది. ఇక కార్యకర్తలు అయితే ఏకంగా పార్టీలో అందరం అధ్యక్షులమే అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఇటువంటి గందరగోళ ప్రకటనలకు స్వస్తి చెప్పి పార్టీ అధిష్టానం స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగా పలువురు జనసేన కార్యకర్తలు కోరుతున్నారు.

రెస్టారెంట్ ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు

విశాలాంధ్ర -మాకవరపాలెం: మండలం కొండల గ్రహారం గ్రామం లో ఆదివారం రెస్టారెంట్ ను ప్రారంభించిన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ కార్యక్రమం లో కొండల అగ్రహారం ఎంపీటీసీ శంకర్రావు గిడుతూరు మాజీ సర్పంచ్ చినబాబు బయ్యవరం మాజీ సర్పంచ్ లాలం వెంకటరమణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీసీటీవీలో ఏర్పాటుతోనే చోరీలకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ఎస్సై ఏ శ్రీనివాసరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలోనూ కూడళ్ళలో దేవాలయాలలోనూ,వ్యాపార సముదాయాలలోనూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని అలాగే విలువైన వస్తువులు, లోహపు విగ్రహాలు, నగదు ఉన్నచోట్ల ప్రత్యేక సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు ఈ సందర్భంగా బుచ్చయ్యపేట మండలంలోని అన్ని దేవాలయాలకు స్వయంగా వెళ్లి నోటీసులు అతికించడం జరిగిందని అదేవిధంగా గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ప్రతి గ్రామంలోనూ గ్రామ ప్రజలు నాయకులు పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వేపాడ : నేడు అనగా సోమవారం వేపాడ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు(సతీష్) అధ్యక్షతన మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబోయే ఈ సర్వ సభ్య సమావేశానికి . మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో వున్న ప్రతి అంశంపై చర్చ జరుగుతుందని మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు అవ్వాలని ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు అందరూ హాజరు అవ్వాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రామానుజం జయంతి

విశాలాంధ్ర-చోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి సందర్భముగా జాతీయ మాథ్స్ డే జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్,హెచ్ ఓ డి డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ రామానుజన్ కడు పేదరికం నుంచి తనకు ఇష్టమైన మ్యాథమెటిక్స్ అనేక ప్రయోగాలతో ప్రపంచంలోనే ఉన్నత స్థానాన్ని ఎదిగిన వ్యక్తి యొక్క జీవిత చరిత్రని తెలుసుకోవడం వలన విద్యార్థి స్ఫూర్తి పొంది తన జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికిఉపయోగపడుతుందని తెలియజేశారు. డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ రామానుజన్ కి ఇష్టమైన తీరం సిద్ధాంతాలను కనుగొని, ప్రపంచమే గర్వించదగా భారత దేశవ్యక్తిగా ప్రతి భారతీయుడు గర్వపడాలని తెలియజేశారు. జువాలజీ హెచ్ ఓ డి డాక్టర్ రత్నభారతి ,ఫిజిక్స్ హెచ్ సుధీర్, కెమిస్ట్రీ జి వెంకటేష్ ,సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రాఫుద్దీన్, శ్రీ డి మాల్యాద్రి,ఎకనామిక్స్ హెచ్ ఓ డి డాక్టర్ రాధాకృష్ణ,కామర్స్ హెచ్ ఓ డి శ్రీ వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ,డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి,డాక్టర్ మల్లిబాబు, శ్రీమతి పిచ్చమ్మ, డాక్టర్ నారాయణ మూర్తి, సరస్వతి ,రామలక్ష్మి, కోమల, పిడి మూర్తి,బోటనీ తాతారావు, కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్ రాజేష్, కామర్స్ శ్రీనివాసరావు, రామానుజన్ జయంతి సందర్భంగా సైన్స్ విద్యార్థులు ప్రతి విద్యార్థికి పెన్నులను బహుకరించారు.

భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం

నలుగురు భవన నిర్మాణ కార్మికులకు గాయాలు

విశాలాంధ్ర-అనకాపల్లి: మండలంలో రేబాక పంచాయితీ కాపుశెట్టివానిపాలెం గ్రామంలో భవననిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది.గ్రామంలో ఆసుపత్రి నిమిత్తం మూడు అంతస్తుల భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.మూడవ అంతస్తులో గోడలకు ప్లాస్టింగ్ చేస్తుండగా ఆదివారం ఉదయం డెకింగ్ పై ఉన్న నలుగురు కార్మికులు కిందపడి గాయాలపాలయ్యారు.క్షతగాత్రులను 108 లో స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. భవన నిర్మాణ కార్మికులు శ్రీకాకుళం జిల్లా సత్తబొమ్మలి, నౌపాడు గ్రామానికి చెందిన భవన నిర్మాణం కార్మికుడు జీరు చిన్నారావు నడుం విరిగిపోయింది.అదే గ్రామానికి చెందిన లోపల్లి సోమేశ్వరరావు తలకు తీవ్ర గాయమై కాలు విరిగిపోయింది. వీరితో పాటు ఒరిస్సా కు చెందిన మరో కూలి కృష్ణారావు తలకు తీవ్ర గాయమై కాలు విరిపోయినట్లు స్థానికులు చెప్పుతున్నారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను నిలువుదోపిడీ చేస్తే సహించేది లేదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-నర్సీపట్నం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్ చార్జీల పేరిట పెనుబారం మోపి వారి నడ్డి విరిచే విధంగా చేస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. 24వ జిల్లా మహాసభల సందర్భంగా ముగింపు రోజైన ఆదివారం లియో గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పెడితే వాటిని బద్దలు కొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చారని ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం మోపితే ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఆదాని గ్రూప్ సంస్థలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చేతులు కలిపి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇదే విషయంపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా కోర్ట్ల కేసు వేశారని అది ఏమైందో ఇప్పటికీ తేలలేదు అన్నారు. వీటన్నిటికీ టిడిపి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ మెటల్ పేరుతో వైసిపి హయాంలో కుంభకోణం జరిగిందన్న టిడిపి నేతలు ఇప్పుడు తమ ప్రభుత్వం హయాంలో ఎందుకు విచారణ చేయట్లేదు అర్థం కావట్లేదు అన్నారు. వీటన్నిటిపై ప్రజలకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అతని గ్రూప్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వానికి ఉన్న సత్సంబంధాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి తప్ప హాని కలిగేలా ఉండకూడదని డిమాండ్ చేశారు. 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలో భూ కుంభకోణాలపై సిట్ వేసిందని, వైసిపి హయాంలో కూడా సిట్ వేశారని సంవత్సరాల గడుస్తున్న ఆ సిట్ నివేదికను ఇప్పటివరకు ప్రజల ముందుకు తీసుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వీటన్నిటిపై స్పష్టమైన వైఖరి తెలపకపోతే వామపక్షాలు ఇతర పార్టీలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రస్తుతం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు పెట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామంటూ ప్రగల్బాలు పలుకుతున్నాయని ఈ రెవెన్యూ సదస్సుల వల్ల ప్రజలకు కలిగే ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏమైనా ఉంటే ఉత్తరాంధ్ర సృజల స్రవంతి పథకాన్ని పూర్తి చేయాలన్నారు%శీ%దో వారి ఆలోచనకే వదిలేస్తున్నామన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పై స్పష్టమైన వైఖరి ఆవులంబించట్లేదని రోజుకో కారణాలతో ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో పడేసారన్నారు. పరిశ్రమంలో రాకను తాము స్వాగతిస్తున్నామని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడంపై విశాఖ ప్రజలను తడి గుడ్డతో గొంతు కోయడమేనని అభిప్రాయ పడ్డారు. రాయల సీమ కన్నా ఉత్తరాంధ్ర చాలా వెనుకబాటు తనంలో ఉందని దానిని ఎందుకు అ బి. వృ ద్ధి చేయటం లేదో (ప్ర జ ల క ు) సమాధానం చెప్పాల్సిన అవసరం టిడిపి ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వం వచ్చే ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంవారి అవివేకానికే నిదర్శనం అన్నారు. వైసిపి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు శాసనసభలో జగన్మోహన్ రెడ్డి హాజరై ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. సిపిఎం గిరిజన సంఘం నాయకులు సురేంద్ర మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 350 వరకు ఆదివాసి గ్రామాలు ఉన్నాయని, నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేసి ఒక ఐఎస్ అధికారి నియమించి తద్వారా అభివృద్ధి చేయాలని కోరారు.గిరిజనుల రక్షణ కావాలంటే ఐదవ షెడ్యూల్లో ఆదివాసి గ్రామాలను చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల గిరిజన గ్రామాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన ఆనందంగా ఉందని ఇచ్చిన హామీలను అమలు చేస్తే మరింత సంతోషంగా ఆదివాసి ప్రజలు ఉంటారన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం, సిపిఎం నాయకులు ప్రభావతి, త్రిమూర్తులు రెడ్డి, వెంకన్న,కోటేశ్వరరావు, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

కనొస్స పాఠశాలలో ఘనంగా వార్షిక వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణంలోని కనొస్స ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ జి.ఎన్. అప్పన్న, మండల విద్యాశాఖ అధికారులు కే.ఎన్. గాంధీ, రమేష్ బాబు, నూకరాజు, డైసీ ఆంథోనీ, పాస్టర్లు రాజ్ కుమార్, జయప్రకాష్, ప్రిన్సిపాల్ సంతాన థామస్, మేనేజర్ అలెక్సిస, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలకులు ఎం.వి.శేషగిరిబాబు నేడు జిల్లాకు రాక

ప్రజా ప్రతినిదులతో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై పరిశీలించే నిమిత్తం ఎలెక్టోరల్ రోల్ జిల్లా పరిశీలకులు, రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబు సోమవారం జిల్లాకు వస్తున్నట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.బి. ఆర్.అంబేద్కర్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం 3-00 గంటలకు జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ అధికారులు, జిల్లాకు చెందిన ఎం.పి., ఎం.ఎల్.ఏ.లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షిస్తారని పేర్కొన్నారు.

అ'పూర్వ' కలయిక

విశాలాంధ్ర-మెరకముడిదాం: వాళ్ళం తా ఒక దగ్గర చేరి 20 సంవత్సరాలు అయ్యింది. పదవ తరగతిలో తాము కలిసి చదువుకున్న పాఠశాలలో కలిసే సరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అప్పటిలా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులు కనిపించేసరికి ఒక్కసారి చిన్న పిల్లల్లా మారిపోయారు. ఈ అపూర్వ ఘట్టం ఆదివారం శాంతవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో 2002-2003 పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శాంతవలస జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో కలిసారు. అనంతరం తమ తరగతి గదిలోనికి వెళ్ళి తమ మధురస్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు తదితరులు నిర్వహించారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

విశాలాంధ్ర-గజపతినగరం : : గజపతినగరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే లక్ష్మణరావు శని వారం సాయంత్రం వాహనా లను తనిఖీ చేశారు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గంజా యి రవాణా నియంత్రణలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వాహనదారులు వాహనాలను నడిపేటప్పుడు రికార్డులు సక్రమంగా ఉంచాలని సూచించారు అలాగే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం తాగి వాహనాలను నడిపితే ఫైన్లు వేయ బడును అని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పైడితల్లమ్మ వారిని దర్శించుకున్న ఎంఎం నాయక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పైడితల్లమ్మ వారిని ఆదివారం పశుసంవర్ధక శాఖ సెక్రెటరీ ఎంఎం నాయక్ దంపతులు దర్శించు కున్నా రు. దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ఏడుకొండలు అమ్మవారి ప్రసాదం, ఫోటో అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మార్వో ఎన్ కూర్మనాథరావు, ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి

విశాలాంధ్ర -చోడవరం: చోడవరం వాకర్స్ ఫ్రెండ్స్ హెల్త్ క్లబ్ ఆదివారం నిర్వహించిన పికినిక్ కమ్ జనరల్ బాడీ సమావేశం లో నూతన కార్యవర్గ ఎంపికలో సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి రాంబాబును అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ఈ సమావేశంలో 2024 లో జరిపి న ఆర్థిక లావాదేవీలను సభ్యులుకు సమగ్ర వివరాలతో తెలిపారు. కొత్తగా చేపట్టిన స్లాబ్ నిర్మాన నకు నిధులు సేకరణ గురించి తెలిపారు. ఆ తర్వాత నూతన కార్యావర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా ఓ. రాంబాబు, జనరల్ సెక్రటరీ గా జాజుల జగ్గారావు లతో కూడిన పాత కార్యావర్గం ను ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికను ప్రముఖ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ నిర్వహించగా, పసుమర్తి గుప్త, పబ్లిక్ దినపత్రిక విలేఖరి దేవరపల్లి నవ కుమార్, రమణ, కన్నం నాయుడు బలపరిచారు. సోలార్ పవర్ ట్రీ వాళ్ళు వాకర్స్ కి ట షర్ట్స్ అందజేశారు వైభవ్ జ్యువెలర్స్ జ్ఞాపికలు అందించారు ఈ కార్యక్రమంలో కోక రాంబాబు, పైడారావు, ట. సూరిబాబు, జగన్నాధరావు, కాశీరాజు, దేవానంద్, రాజశేఖర్, మనోహర్, నెహ్రూ బాబు, మల్లిక్, కొమ్మిరెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు శంకరరావు ఎంపిక

విశాలాంధ్ర-నెల్లిమర్ల: దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 3వతేదీ నుంచి ఆరు రోజుల పాటు జరుగునున్న అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన కాళ్ల శంకరరావు ఎంపికయ్యాడు. మండలంలోని మొయిద గ్రామ సచివాలయంలో వెల్ఫేర్. ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శంకరరావు అఖిల భారత కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం ఇది మూడోసారి. ఈ పోటీల్లో శంకరరావు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల పోటీల్లో శంకరరావు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. శంకరరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంఎల్ సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్ బాబు). ఎంపీపి అంబళ్ల సుధారాణి, మొయిద,పూతికపేట గ్రామాల సర్పంచ్ లు అట్టాడ కృష్ణ, లెంక మంగమ్మ, ఎంపీటీసీ పెనుమత్స సంతోష్ బాబు, పంచాయితీ కార్యదర్శి ఎన్. మోహనరావు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

శ్రీ శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాలయం లో ఆదివారం శ్రీనివాస రామానుజన్ గారి 137 వ జయంతి ఘనంగా నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమానికి రిటైర్డు ఎం.ఈ.ఓ సత్యన్నారాయణ మరియు స్థానిక గ్రంధాలయం అధికారి సి.హెచ్ కృష్ణ మూర్తి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈయన డిసెంబర్ 22 వ తేదిన 1887 సంవత్సరం లో తమిళనాడులో జన్మించారు. ఈయన తండ్రి శ్రీనివాస్ అయ్యంగార్ మరియు తల్లి కోమల టమ్మాల్. ఈయన 1909 లో జూలై14న జానకి అమాళ్ ను వివాహం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే అపారమైన మేధస్సు తో భారత దేశపు కీర్తి నీ ప్రపంచ గణిత శిఖరాల పై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త , ఈయన కు పుట్టిన రోజున భారత ప్రభుత్వం జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హైస్కూల్ టీచర్ కే. విస్సు మరియు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్వారీ వద్ద లారీ డ్రైవర్ అనుమానస్పద మృతి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో అనకాపల్లి మండలంలో క్వారీలు, క్రషర్‌లలో కార్మికులకు సరైన భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో తరచు కార్మికులు మృత్యువాత పడుతున్న సంఘట అనేకం చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికి క్వారీ యజమానులలో ఎటువంటి మార్పురావడం లేదు.కంటితుడుపు చర్యగా మృతిచెందిన కార్మికుని కుటుంబానికి అకో పాకో ఇచ్చి చేతులుదులుపుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఒక వైపు అయితే ఆదివారం బవులువాడ రమణారెడ్డి క్వారీలో జరిగిన లారీ డ్రైవర్ మృతి సంఘటన అనేక అనుమానాలకు తావిస్తుంది.బవులవాడ పంచాయితీ, దర్జీనగర్ రామాలయం వీధికి చెందిన చవితిన సన్యాసిరావు(నాగు) 45 లారీ డ్రైవర్. శనివారం రమణారెడ్డి క్వారీలో డ్రైవర్‌గా వెళ్లాడు.ఆదివారం తెల్లవారేసరికి శవమై తేలాడు. సన్యాసిరావు మృతివెనుక సందేహాలు ఇంకా నివృత్తి కాకుండానే సెటిల్‌మెంట్‌తో సెటిల్ చేయాలనే ఆలోచనతో విషయాన్ని పక్కత్రోవ పట్టిస్తున్నారు.మృతిని బందువులు వ్యక్తం చేస్తున్న సందేహాలు మేరకు పూర్తి ఆరోగ్యంతో విధులకు వచ్చిన వ్యక్తి మృతిచెందడంపై అనుమానాలు ఉన్నాయని క్వారీలో శనివారం అర్ధరాత్రి జరిగిన గొడవలో, తోటి డ్రైవర్లు కొట్టిన దెబ్బలతో మృతిచెంది ఉంటారని చెప్పుతుండగా అబ్బే అలాంటి ఏమి లేదని మృతుడు సన్యాసిరావు పూల్‌గా మద్యం సేవించి రావడంతో నోటి నుంచి రక్తంకారి చనిపోయాడని క్వారీ సంబందీకులు చెప్పుతున్నారు.నిజంగా నోటి నుంచి రక్తంకారి క్వారీదగ్గర పడిపోయి ఉంటే కుటుంబ సభ్యులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని నిలదీస్తున్నారు. ఈ ప్రశ్నకు సమదానం మాత్రం శూన్యం. ఇన్ని అనుమానాల మధ్య మృతదేహంతో క్వారీ వద్దే టెంట్‌వేసి నిరసన తెలుపుతున్న కుటుంబ సభ్యులను అక్కడే వదిలేసి సెటిల్‌మెంట్ పంచాయితీని ఏకంగా కేసు నమోదు చేసే చోట పెట్టడం చాలా విడ్డూరం. క్వారీ ప్రమాదంలో చనిపోలేదని కాబట్టి మృతిని కుటుంబానికి పరిహారం ఇవ్వాలిసిన అవసరం లేదని అసలు యాజమాని రమణారెడ్డి,లీజుదారుడు మురళీ తప్పించుకొనే ప్రయత్నం చేయడం మరో విశేషం.సెటిల్‌మెంట్ వ్యవహారం కొలిక్కిరాకపోవడంతో ఆదివారం రాత్రి 7:30 వరకు క్వారీ వద్దే చిమ్మచీకటిలో మృతదేహంతో కుటుంబ సభ్యులు,మహిళలు వేసి చూడడం దారుణం. జరిగిన సంఘటనపై ఎవరికి వారు తప్పించుకొనేదోరణిలో వ్యవహరించడం మరింతదారుణం. ఏదైమైనా జరిగిన సంఘటపై పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ఆత్మా, అనారోగ్య సమస్యతోనే చనిపోయాడని అనే విషయాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధికి తాము సైతం... సరైన ప్యాకేజీ ఇవ్వండి

- బాధితులు గోడు విని సానుకూలంగా స్పందించిన రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర-మునగపాక: అనకాపల్లి పూడిమడక రోడ్డు విస్తరణలో భూములు,ఇళ్ల స్థలాలు కోల్పోతున్న మునగపాక గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది పిలుపు మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. 2021లో గత వైసిపి ప్రభుత్వం హయంలో అప్పటి ప్రభుత్వం నిబంధన మేరకు 100 అడుగుల రోడ్డు విస్తీర్ణానికి గ్రామస్తుల అంగీకరించారు. ఆనాటి విలువ ప్రకారం గజానికి 6000 రిజిస్ట్రేషన్ విలువ ఉండగా 1o2 పద్ధతి ప్రకారం గజానికి 18,504 రూపాయల నిర్ణయం మేరకు బాధితులు అంగీకరించి సంతకాలు చేశారు. అయితే గత ప్రభుత్వం సకాలంలో బాధితులకు చెల్లింపులు చేయని కారణంగా రెండేళ్లు గడిచిపోయింది. గత నెలలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అచ్యుతాపురం సెజ్ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రోడ్డు విస్తరణ చేసేందుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా గత నెలలో రెవెన్యూ అధికారులు బాధితులను పిలిచి సమావేశపరిచారు. అయితే గత రెండు సంవత్సరాల కిందట ఇస్తామన్న నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడంతో ఆగ్రహించిన బాధితులు దానికి అంగీకరించలేదు.తిరిగి 22వ తేదీ ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ ఆదిమహేశ్వరరావు,బొడ్డేడ ప్రసాద్, ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు,ఏవి సత్యనారాయణ వంటి గ్రామ పెద్దలు రోడ్డు విస్తరణ అవసరాలను బాధ్యతలకు నచ్చచెప్పి స్థానిక ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు,జిల్లా కలెక్టర్కు బాధితుల గూడును విన్నవించి నష్టపరిహారం పెంపుకు, ఇల్లు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తామని అభివృద్ధిని అడ్డుకోవద్దని వారు బాధితులకు తెలపడంతో ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ మునగపాకలో గజానికి 9000 ఉండగా ఎప్పటి విలువ ప్రకారం లెక్కిస్తే సుమారు 27,000 అవుతుందని కానీ తమకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అవగాహనలో ఉన్నందున సుమారు 25000 ఇప్పించే విధంగా ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్కు విన్నవించి తమకు న్యాయం చేయాలని అభివృద్ధికి ఆటంకం కానీయమని తామంతా రోడ్డు విస్తరణ అగ్రిమెంట్కు ఒప్పుకుంటున్నామని పెద్దల సమక్షంలో సంతకాలు చేశారు. అయితే ఎమ్మెల్యే,కలెక్టర్ పారితోషకం పెంచుకుంటే అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసే విధంగా మీరే చర్యలు చేపట్టాలని గ్రామ పెద్దలుకు,రెవెన్యూ సిబ్బందికి వారు విన్నవించుకున్నారు.

శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయంకు దీపం కుందులు వితరణ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో వేంచియున్న శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంకు మాజీ సర్పంచ్ శరగడం వెంకటరమణ జ్ఞాపకార్థం వారి కుమారుడు భీమవరం జిల్లా డ్వామా పిడి శరగడం తారక వెంకట రాజేశ్వరరావు దంపతులు సుమారు 15 వేల రూపాయలు విలువైన దీపం కుందులను శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,తిమ్మరాజుపేట గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.